గ్రూపు చర్చల్లో 'ఆదిత్య' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

విజయవాడ కెఎల్ యూనివర్సిటీలో డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ సర్వీస్ స్టేట్ యూత్ ఫెస్టివల్-2022 కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఇఇఇ ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఉష గ్రూపు చర్చల్లో ద్వితీయ స్థానాన్ని పొందారు. ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల సెక్రెటరీ, చైర్మన్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి గెలుపొందిన విద్యార్థిని అభినందించారు. వివిధ విభాగాల హెచ్‌ఒడిలు, అధ్యాపక బృందం విద్యార్థిని ప్రశంసించారు.

విద్యార్థికి షీల్డ్ అందజేస్తున్న కళాశాల యాజమాన్యం

'రక్తహీనత నివారణకు ప్రత్యేక చర్యలు'

ప్రజాశక్తి - రాయచోటి

మహిళలు, విద్యార్థుల్లో రక్త హీనతను దూరం చేయడానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి ఆదేశించారు. గురువారం వెలగపూడి సచివాలయం నుంచి మనబడి నాడు-నేడు, మెడికల్ అండ్ హెల్త్, పిఆర్అండ్ ఆర్‌డి, ఎడ్యుకేషన్ తదితర శాఖల ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ డ్రాప్ బాక్సులపై ప్రత్యేక దృష్టి పెట్టి పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్కూళ్లలో టాయిలెట్స్ మరమ్మతులుంటే వెంటనే చేయించాలని చెప్పారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబుల పంపిణీ పూర్తి చేయాలన్నారు. తాగునీటి ప్లాంట్లు పనిచేసేలా చూడాలన్నారు. హెల్త్ క్లినిక్ భవనాలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పేర్కొన్నారు. అర్బన్ హెల్త్ మిషన్ రిక్రూట్మెంట్‌లో ఖాళీలను త్వరగా నింపాలన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. హై రిస్క్ ప్రెగ్నెంట్ విమెన్ జనరల్ ఓపి, రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ గిరీష, పిడి కృష్ణ నాయక్, డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య, పిఆర్ఎస్ఇ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

భూ అక్రమాలపై సమగ్ర విచారణ : 'గడికోట'

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

నియోజకవర్గ పరిధిలోని రెవెన్యూలో భూ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి పూర్తి సమాచారాన్ని అన్ని తహశీల్దార్ కార్యాలయాలలో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవినీతిని ఎక్కడా సహించకూడదన్న ఉద్దేశ్యం ప్రభుత్వమిదన్నారు. ఖచ్చితంగా ప్రజల కోసం పారదర్శకంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో అన్ని రంగాలలో జరిగే అవినీతిని పారదోలేందుకు నవశకం కృషి చేస్తున్నామన్నారు. రెవెన్యూలో ఎక్కువగా అవినీతి జరుగుతున్నట్లు వినిపిస్తోందన్నారు. అది ప్రజా ప్రతినిధులు కావొచ్చు.. అధికారులు కావొచ్చు ఎవరినైనా ఉపేక్షించేది ఉండదన్నారు. భూ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని కోరిన ప్రతిపక్ష నాయకుల సూచనలను అమలు చేస్తున్నామన్నారు. ఎప్పుడైతే రాయచోటి చుట్టుప్రక్కల ప్రాంతాలకు సంబంధించి 15 ఏళ్లకు సంబంధించిన డికెటి, చుక్కల భూములు, మిలటరీ పట్టాలు, పెండింగ్ రిజిస్ట్రేషన్లకు సంబంధించిన భూముల వివరాల డేటాను పొందుపరిచిన బుక్‌లెట్‌ను రాయచోటి తహశీల్దార్ కార్యాలయంలో అందుబాటులో అధికారులు ఉంచుతామని పేర్కొన్నారు. కలెక్టరు విన్నవించి అదే రీతిలో నియోజకవర్గంలోని లక్కిరెడ్డిపల్లెలో సహ మిగిలిన అన్ని మండలాలలో కూడా పూర్తి డేటాను పది రోజుల్లోగా తయారు చేయించి పారదర్శకంగా ఉంచుతామన్నారు. ఆ డేటాను చదువుకునే ఓపిక లేక ఆరోపణలు చేస్తే వారి విజ్ఞతకే వదిలేస్తామన్నారు. లేదా ఆ డేటాను చదువుకునే ఓపిక లేదు..నియోజకవర్గ పరిధిలో పలానా సర్వే నెంబర్‌లో అవినీతి జరిగింది. పలానా భూమిలో అక్రమాలను జరిగాయని తహశీల్దార్‌కు రాతపూర్వక ఫిర్యాదు ఇస్తే మూడు రోజుల లోపల ఫిర్యాదుదారుడికి పూర్తి సమాచారాన్ని అందించే విధంగా రెవెన్యూ ప్రక్షాళన చేస్తున్నామన్నారు. ఈ తరహాతో పాటు భవిష్యత్ తరాల వారికి కూడా భూముల విషయంలో పారదర్శకత ఉండాలని, గతంలో తప్పులు చేసిన వారికి ఇటువంటి ఆలోచనలు రాకూడదని ప్రక్షాళన చేయడమే తన ధ్యేయమన్నారు. నాపేరు చెప్పి అక్రమాలు, అన్యాయాలు చేయాలని ఎవరైనా ప్రభుత్వ కార్యాలయాలలోనూ, ఎక్కడైనా కానీ ఒత్తిడి చేసినా అధికారులు కానీ, ఎవ్వరూ కానీ నమ్మొద్దని పేర్కొన్నారు. ఇంతకన్నా పారదర్శకంగా ఇంక ఏరకంగా ఉండాలో సూచనలు సలహాలు ఇస్తే పాటిస్తామన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు

కార్మిక చైతన్య యాత్రలో సిఐటియు రాష్ట్ర నాయకులు అజయ్‌కుమార్, రమాదేవి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు రాబోయే రోజుల్లో కార్మిక పోరాటాలను మరింత ఉధృతం చేయనున్నట్లు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కటారి అజయ్‌కుమార్, దయా రమాదేవి పిలుపునిచ్చారు. ఈ పోరాటాల్లో కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. పీలేరు నుంచి ప్రారంభమైన కార్మిక చైతన్య యాత్ర రెండో రోజు గురువారం రాయచోటికి చేరుకుంది. రాయచోటి పట్టణంలోని బంగ్లా వద్ద ఈ యాత్రకు సిఐటియు నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి ఎ.రామాంజులు అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కటారి అజయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో షెడ్యూల్ కార్మికుల వేతనాలను సవరించేందుకు కనీసం కనీస వేతన సలహా కమిటీని ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. ఇది ప్రభుత్వానికి ఏ మాత్రం భారమయ్యేది కాకపోయినా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. తద్వారా ప్రయివేటు సంస్థల యాజమాన్యాలు కనీస వేతనాలను నామ మాత్రంగా ఇస్తున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోనున్న పరిశ్రమల్లో కేవలం ఆరేడు వేల రూపాయల వేతనం మాత్రమే వేతనమిస్తున్నారని చెప్పారు. ఈ విషయాన్ని అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో సిఐటియుగా ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ఇప్పటి వరకు కనీస వేతన సలహా కమిటీని ఏర్పాటు చేయలేదని విచారం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి కార్మిక చట్టాలన్నింటినీ రద్దు చేసి లేబర్ కోడ్స్‌గా మారుస్తోందన్నారు. రక్షణగా ఉన్న అనేక కార్మిక చట్టాలు పోనున్నాయని వివరించారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు మార్చి నెలలో చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టేలా నిర్ణయించినట్టు తెలిపారు. ఏప్రిల్ ఐదవ తేదీన చలో ఢిల్లీ కార్యాక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాలకు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర నాయకులు దయా రమాదేవి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ మూసివేసే అనేక మంది కార్మికులను వీధులపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటుపరం చేసేందుకు పూనుకుంటే అక్కడి కార్మికులు ఏడాదిగా పోరాటాలు సాగిస్తూ కాపాడుకుంటూ వస్తున్నారన్నారు. ఒకవైపు నిరుద్యోగం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నింటిపైనా రాష్ట్ర మహాసభల్లో చర్చించి జనవరి రెండు నుంచి భీమవరంలో జరిగే రాష్ట్ర మహాసభల జయప్రదానికి కార్మిక ప్రజలు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు మాట్లాడుతూ ధరలకనుగుణంగా కేరళలో రోజుకు రూ.800 చొప్పున రూ.24 వేలు ఇస్తే ఇక్కడ ప్రభుత్వం ఇసుక సిమెంట్ ధరలు పెంచి బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డులు నాశనం చేస్తూ ఉపాధి లేకుండా చేయడం తగదన్నారు. వెయ్యి మందికి ఉపాధి కల్పించేలా పరిశ్రమ అవసరం ఉందన్నారు. భవిష్యత్‌లో మహాసభ కర్తవ్యాల పట్టిని కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎ.రమణ, ఓబులమ్మ, ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి భాగ్యలక్ష్మి, మెహరున్నీసా, సుబ్రహ్మణ్యంరాజు, నాగేశ్వర గౌడ్, ఖాజాబీ, విజయ, సిద్దమ్మ, సురేఖ, రామచంద్ర, మాధవ బిల్డింగ్, ఆటో, కార్మికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర నాయకులు రమాదేవి

ఆర్‌టిసి బస్సులో ప్రయాణం సురక్షితం : ఎమ్మెల్యే

జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-పీలేరు

ప్రయివేటు వాహనాల్లో ప్రయాణం కన్నా ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణమే సురక్షితం, క్షేమకరమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఆర్‌టిసి మాజీ జోనల్ చైర్మన్ జి.వి.శ్రీనాథరెడ్డి తెలిపారు. గురువారం వారు పీలేరు ఆర్‌టిసి డిపో నుంచి ప్రయాణీకులకు సౌకర్యంగా శ్రీశైలం, అనంతపురంకు కొత్త బస్సు సర్వీసులను స్థానిక బస్టాండులో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆర్టీసి కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు దానికి ప్రజా రవాణా సంస్థగా గుర్తింపునిచ్చి ప్రభుత్వంలో విలీనం చేశారన్నారు. ఆర్టీసి కార్మికులను ఉద్యోగుల గుర్తింపు కల్పించారని చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసిని గట్టెక్కించడానికి ఎన్నో మంచి ఆలోచనలతో సంస్థ అభివృద్ధికి సిఎం చేస్తున్న కృషికి సంస్థలోని ప్రతి ఉద్యోగి అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. పీలేరు డిపో నుంచి ప్రారంభించిన కొత్త బస్సు సర్వీసులను ప్రజలు, ప్రయాణీకులు సద్వినియోగం చేసుకుని సంస్థ ఆర్థికాభివృద్ధికి తమ వంతు తోడ్పాడు అందివ్వాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా రవాణా సంస్థ డైరెక్టర్ ఎ. రాజా రెడ్డి, పీలేరు సర్పంచి డాక్టర్ షేక్ హబీబ్ బాష, మండల కన్వీనర్ దండు జగన్మోహన్‌రెడ్డి, వైస్ ఎంపిపిలు హరితా వెంకట్రమణ, నెల్లూరు వెంకటాచలపతి, జిల్లాపరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎస్ఎండి షఫి, మాజీ సర్పంచ్ హమయూన్, పుర ప్రముఖులు, డిపో మేనేజరు బండ్ల కుమార్, గ్యారేజ్ ఇన్‌చార్జ్ హరినాథ్ రెడ్డి, ట్రాఫిక్ సూపర్వైజర్లు, సుధాకర్ నాయక్, రెడ్డెప్ప, అసోసియేషన్ నాయకులు, పిఎన్ఎమ్ రాజు, రమణ, చంద్ర శేఖర్, అజాద్, మధుసూధన్, గరవయ్య, డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి : జెడి

రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ

ప్రజాశక్తి వీరబల్లి

సరైన యాజనమ్యా పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ అన్నారు. గురువారం మండలంలోని పెద్దవీడు పంచాయతీ రెడ్డివారిపల్లి, సంఘమండపల్లి రైతులకు వేరుశనగ పంట పొలంలో పొలంబడి కార్యక్రమంపై వ్యవసాయాధికారి స్వాతి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఉమామహేశ్వరమ్మ రైతుల పొలంలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేరుశనగ విత్తనం విత్తే ముందు నుంచి విత్తనం తయారయ్యే వరకు రైతు అవలంబించవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. తక్కువ పెట్టు బడితో ఎక్కువ దిగుబడులు సాధించేటట్లు అవగాహన కల్పించారు. ఇటువంటి పొలంబడి కార్యక్రమం ప్రతి గురువారం రైతు పొలంలో జరుగుతుందని తెలిపారు. బృందాలుగా ఏర్పడి వారు పంటను పరిశీలించి, నేల, మొక్క, ఆరోగ్య స్థితి కలుపు మొక్కలు పురుగు తెగుళ్ల వాతావరణం వాటిపై రైతులకు సూచనలు, సలహాలు ఇస్తారు. ఇచ్చిన సలహాలు సూచనలు అమలు చేస్తే రైతులకు దాని ప్రతిఫలం ఎలా ఉంటుందో రైతుల స్వయంగా తెలుసుకోవచ్చు అన్నారు. పక ృతి వ్యవసాయానికి, రసాయన వ్యవసాయానికి తేడా ఇంకా మెరుగైన పద్ధతులు పాటించడానికి సామూహికంగా రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడానికి సులభతరం అవుతుందన్నారు. ఈ మూడు సీజన్లకు సంబంధించి మేలైన యాజమాన్య పద్ధతుల పాటించి పంట సాగు చేసిన రైతులకు జిఎపి సర్టిఫికెట్ ఇస్తారని దీనివలన వారు పండించిన దిగుబడులకు అధిక గిట్టుబాటు ధరలు పొందవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో ఎఒఎలు శ్రీకాంత్, సావిత్రి, ఎఒలు రమేష్ రాజు, మల్లికా, వీరబల్లి వ్యవసాయ శాఖ అధికారి స్వాతి, ఎఇఒ షణ్ముగం, నాగేంద్ర, నవీన్ అన్ని గ్రామాల రైతులు, ఆర్‌బికె సిబ్బంది, పాల్గొన్నారు.

వైసిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చింతల

టిడిపి నుంచి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి నవరత్నాల ద్వారా ప్రజలకు నేరుగా పథకాలను వారి ఖాతాల్లో జమ చేస్తూ.. ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గండబోయనపల్లిలోని ఎమ్మెల్యే చింతల, ఎపిఎండిసి డైరెక్టర్ హరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో కలికిరి మండలం పల్లవోలుకు చెందిన టిడిపి నాయకులు శేఖర, చిన్న రెడ్డెప్పరెడ్డి, సంపత్, ఎల్లయ్య, వెంకటేష్, చోటేసాబ్, రమేష్, శ్రీనివాసులు తదితరులు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరిని ఎమ్మెల్యే చింతల వైసిపి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు శరత్ కుమార్‌రెడ్డి, వెంకట్రమణారెడ్డి, రమేష్ కుమార్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, శీనా పాల్గొన్నారు.

పింఛన్లను పునరుద్ధరించాలి

రాయచోటి టౌన్: ప్రభుత్వం రద్దు చేసిన వృద్ధాప్య, వితంతు, విభిన్నప్రతిభావంతులు, ఒంటరి మహిళల తదితర సామాజిక భద్రత పింఛన్లను పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం రాయలసీమ ఇన్‌ఛార్జి పెడబల్లి నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షులు కరకోట కిషోర్ బాబు డిమాండ్ చేశారు. గురువారం కలెక్టర్ అవరణంలో దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని గత సంవత్సరంలో రెండు వేల మందికిపైగా పింఛన్లు తొలగించారని తెలిపారు. విద్యుత్ మీటర్ రీడింగ్ 300 యూనిట్లు దాటిన సామాజిక భద్రత పెన్షన్ రద్దు చేయడం చాలా బాధాకరమన్నారు. న్యాయ సమ్మతం కానీ ఆంక్షలు భూతద్దంలో వెతికి ఎన్నో ఏళ్లుగా పింఛన్ పొందుతున్న వారు ఇప్పుడు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సిందేనా అని మండిపడ్డారు. పాదయాత్రలో చెప్పిన వాగ్దానం ఇదేనా అని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి పింఛన్ రద్దు అనలేదని ఇప్పుడు ఇలా చేయడం సమంజసం కాదని ఏళ్ల తరబడి పెన్షన్ పొందుతున్న దివ్యాంగులు వెంటనే సదరన్ సర్టిఫికెట్లు తెస్తేనే పింఛన్ లేకపోతే రద్దు అవుతాయి అని నోటీసులు ఇస్తే ఎలాగని పేర్కొన్నారు. పది నిమిషాలు కూడా నిలబడని వికలాంగులు కార్యాలయాల చుట్టూ గంటలు తరబడి ఎలా తిరుగుతారని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో వికాలంగుల సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డయ్య, జిల్లా అధ్యక్షులు నాగేశ్వర, పట్టణ ఉపాధ్యక్షులు లోకేష్ చిన్న మండెం మండల అధ్యక్షుడు నరసింహులు, ఉపాధ్యక్షులు శంకరయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ కులయ్యప్ప, ప్రధాన కార్యదర్శి అది నారాయణ పాల్గొన్నారు.

రిలేదీక్షల్లో మాట్లాడుతున్న నాయకులు

రీ సర్వే వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - రాయచోటి

జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం (సమగ్ర సర్వే) కార్యక్రమం వేగవంతం చేయాలని సిసిఎల్ఎ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లు, జెసిలను ఆదేశించారు. గురువారం విజయవాడలోని తన కార్యాలయం నుండి సంబందిత శాఖల కార్యదర్శులతో కలిసి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం (సమగ్ర సర్వే) కార్యాచరణ, అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్‌లు, జెసిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిసిఎల్ఎ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ గిరిష పిఎస్, డిప్యూటీ తహశీల్దార్ క్రాంతి కుమార్, రీసర్వే అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిసిఎల్ఎ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిసాత్మకంగా నిర్వహిస్తున్న రీ సర్వే కార్యక్రమాన్ని సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. రీ సర్వేలో ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. సర్వే సిబ్బంది ఫీల్డ్‌కి వెళ్లి ఫీల్డ్ పిఒఎల్ ఆర్ పక్కగా పగడ్బందీగా చేపట్టాలన్నారు. గ్రౌండ్ ట్రుతింగ్ చేసే సమయంలో విఆర్ఒ తప్పనిసరిగా ఉండాలన్నారు. జిల్లాల వారీగా చుక్కల భూములకు సంబంధించి నివేదికలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. రీ సర్వే కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయకుండా చేపట్టాలని ఇందుకు ఆర్డీవోలు, తహశీల్దార్లు రీసర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ గిరీష మాట్లడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రీసర్వే కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సర్వే టీం సభ్యులు నిబంధనల ప్రకారం సర్వే కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. భూ వివాదాలను పరిష్కరించడం అన్నది సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యాల్లో ఒకటని ఆ దిశగా సమగ్ర సర్వేను నిర్దేశించుకున్న సమయంలోగా పూర్తిచేయడానికి అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలోని రీ సర్వేకు సంబంధించిన అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన గడువులోగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలు తప్పవని టౌన్ సిఐ ఎస్.మురళీకృష్ణ తెలిపారు. డిఎస్‌పి కేశప్ప ఆధ్వర్యంలో బహిరంగ ప్రదేశాలలో ఉన్న షెడ్లు దగ్గర ఉన్న వ్యర్థ పదార్థాలు అన్నిటిని కూడా పూర్తిగా కాల్చి వేశారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి అల్లర్లకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపిస్తామని తెలిపారు.

చిన్నమండెం : నూతన సంవత్సరం రాబోయే సందర్భంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ, అల్లరి చేసే వారిపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ రమేష్ బాబు పేర్కొన్నారు. మండలంలో ఎక్కడైనా మహిళలను కానీ, పిల్లలను కానీ ఆకతాయిలు తాగి ఆట పట్టించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా ఇబ్బందులు కలిగించితే ఆయా గ్రామ పరిధిలోని కార్యదర్శులకు మహిళా పోలీసులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

నిరంతరం అప్రమత్తంగా ఉండాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

నిరంతరం అప్రమత్తంగా ఉండడం వలన నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని డిఎస్‌పి కేశప్ప పేర్కొన్నారు. స్థానిక టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో మహిళా సంరక్షణ పోలీసులతో జరిగిన సమావేశంలో పలు సూచనలు చేశారు. ప్రజలు ఎవరైనా రానున్న సంక్రాంతి సెలవుల దృష్ట్యా బయట ఊర్లకు వెళ్ళినప్పుడు ఎల్‌హెచ్‌ఎంఎస్ సిస్టంను వినియోగించుకోవాలని, విలువైన బంగారు ఆభరణాలను ఇంట్లో ఉంచి వెళ్ళరాదని తెలిపారు. యాంటీ డ్రగ్స్ మత్తు పదార్థాల విషయంలో జరుగు అనర్థాలను ప్రజలకు వివరించాలని సైబర్ క్రైమ్ పట్ల జరిగే అనర్థాలను ప్రజలకు వివరించాలన్నారు. మహిళల సంరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి దిశా చట్టం మరియు దిశా యాప్ గురించి ప్రజలకు వివరించాలని తెలియజేశారు. స్కూల్స్ మరియు కాలేజీలలో ఈవ్‌టీజింగ్ చేసే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరికైనా సమస్యలు ఉన్నప్పుడు డయల్ 100కు ఫోన్ చేయాలని బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారి పట్ల కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా బహిరంగంగా కేకులు కట్ చేయరాదని, నూతన సంవత్సర వేడుకలు ఇండ్లలోనే సంతోషంగా జరుపుకోవాలన్నారు. సమావేశంలో మదనపల్లి టూ టౌన్ సిఐ ఎస్.మురళీకృష్ణ, ఎస్ఐ జి.చంద్రమోహన్ పాల్గొన్నారు.

తలకోనకు ప్రత్యేక బస్సులు : డిఎం

రాయచోటి టౌన్: నూతన సంవత్సరం సందర్భంగా రాయచోటి డిపో నుంచి తలకోనకు స్పెషల్ బస్సు ఏర్పాటు చేసినట్లు అసిస్టెంట్ మేనేజర్ సుబ్బమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా పర్యాటకుల కోసం ఆదివారం రాయచోటి నుంచి పీలేరు, భాకరా పేట మీదుగా తలకొనకు స్పెషల్ సర్వీసు ఏర్పాటు చేశామన్నారు. రానూపోనూ పెద్దలకు రూ.305, టికెట్ ధర నిర్ణయించామన్నారు. ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. ఆదివారం ఉదయం 9.00, 9.30, 10.00 గంటలకు సర్వీస్ ఉందని తెలిపారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు రాజు స్కూల్ క్రీడాకారులు

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్ర స్థాయి అండర్-19 బాలబాలికల హాకీకి జిల్లా స్థాయి ఎంపికల్లో రాజు స్కూల్ హాకీ అకాడమీ నుంచి ఆరు మంది క్రీడాకారులు ఎంపికైనారు. ఈ నెల 29 నుంచి 31 వరకు విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎం.హిమబిందు జి.కృష్ణ, జి.నవీన్, కె.అశోక్, ఎస్.బాబా ఫక్రుద్దీన్, దినేష్ ఎంపికయ్యారు. గత వారం కడప స్పోర్ట్స్ స్కూల్‌లో రాష్ట్ర స్థాయి 19 ఏళ్ల బాలబాలికలు విజేతలుగా నిలిచారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన హాకీ క్రీడాకారులను రాజు స్కూల్ ప్రధానోపాధ్యాయులు సదాశివారెడ్డి, సిఐ చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యులు రవిరాజు, కోచ్‌లు వారిని అభినందించారు.

క్రీడాకారులతో పాఠశాల ఉపాధ్యాయ బృందం

'ఇదేం ఖర్మ'లో సమస్యలు నోట్ చేసుకుంటున్న రమేష్‌రెడ్డి

జగన్ దిగాలి బాబు రావాలి : ఆర్ఆర్

ప్రజాశక్తి - రాయచోటి

మన రాష్ట్రానికి పట్టిన ఖర్మ పోవాలంటే వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి దిగిపోవాలి, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణం మూడవ వార్డులో మన రాష్ట్రానికి ఇదేమిఖర్మ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి చేపట్టారు. ఒక్క అవకాశం ఇవ్వండి రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలు అధికారం కట్టబెడితే ప్రజలపై భస్మాసురుని మాదిరిగా చేయి పెట్టారని ఎద్దేవ చేశారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత తగ్గించిన ధరలు ఏమీ లేవన్నారు ప్రజల ఆశ ఆశయాలు నీరుగారి పోయాయన్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతుందన్నారు. ప్రస్తుతం ఎక్కడికెళ్లినా వైసిపి ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. అనంతరం మూడో వార్డులో పర్యటించి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. పట్టణంలో అత్యధికంగా ముస్లిమ్ మైనార్టీలున్నారని, వారిని ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలు చెప్పి పబ్బం గడుపుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ హుస్సేన్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు అతావుల్లా, టిడిపి నేతలు మైనుద్దీన్, జావిద్, జాబీర్ సత్యారెడ్డి, మాబు అలీ, ఇలియాజ్,ఇనాముల్లా, మహమ్మద్ జాఫర్, వతన్ నిస్సార్, లక్ష్మీ ప్రసాద్ న్యూ ఆంధ్ర ముబారక్, షబ్బీర్ ఆహ్మద్, సయ్యద్ పజిల్, హాజీ, రామక్రిష్ణ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

ప్రజాశక్తి - రాయచోటి

జాతీయ రహదారుల నిర్మాణం కోసం భూసేకరణ పనులు వేగవంతం చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమ్న అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసీలను ఆదేశించారు. గురువారం వెలగపూడి సచివాలయం నుంచి జాతీయ రహదారులకు భూ సేకరణపై కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ గిరిష పిఎస్, ఎన్‌హెచ్ఎఐ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ పనులను వేగవంతం చేయాలని, నిర్లక్ష్యం చేయరాదని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎంత భూసేకరణ జరిగింది, ఇంకా ఎంత జరగాల్సి ఉంది, పరిహారం చెల్లింపు, డ్రాఫ్ట్ నోటిఫికేషన్ల జారీ తదితర అంశాలపై ఆయన ఆరా తీశారు. పెండింగ్ ఫైల్స్ గురించి ఆయా అంశాల వారీగా ఆర్డీవోలు, తహశీల్దార్లు, ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరించాలన్నారు. భూ సేకరణ ఫైల్స్ ఇ-ఆఫీస్ ద్వారా పంపాలన్నారు. పెండింగ్ ఫైల్స్ ఎప్పటికప్పుడూ పరిష్కారం అయ్యే విధంగా ఉన్నదాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే సేకరించిన భూములకు సంబంధించి లబ్ధిదారులకు త్వరితగతిన నష్టపరిహారం చెల్లించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారుల కోసం సేకరించిన భూములకు త్వరితగతిన నష్టపరిహారం చెల్లించాలని ఆర్డీవోలకు, తహశీల్దార్లకు సూచించారు. నష్టపరిహారం చెల్లింపులలో ఇంకా మిగిలి ఉన్న వారందరికీ వెంటనే నష్టపరిహారం చెల్లించాలన్నారు.

చెక్‌డ్యాం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్ గిరిజా రఘునాథరెడ్డి

చెక్ డ్యాం నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండల పరిధిలోని గుడిపల్లి పంచాయతీ జరప్పల్లి కాలనీ వాగు దగ్గర నూతన చెక్ డ్యాం నిర్మాణానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఐసిఐసిఐ ఫౌండేషన్ సౌజన్యంతో గురువారం భూమిపూజ నిర్వహించారు. స్థానిక సర్పంచ్ ప్యాయల గిరిజా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఈ చెక్ డ్యాం నిర్మాణం పూర్తయితే ఇక్కడి ప్రజలు, రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అదేవిదంగా మా గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయడానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటప్ప, ఎంపిటిసి యల్లప్ప, జెడ్పిటిసి రామచంద్ర, ఐసిఐసిఐ ఫౌండేషన్ మధుప్రియ, సాయిలీల, నాయకులు ఆదిశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, రామాంజులు, రాజన్న, గ్రామప్రజలు పాల్గొన్నారు.

పంచాయతీని అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి-నందలూరు

నందలూరు గ్రామ పంచాయతీని అన్ని విధాల అభివృద్ధి పరచాలని సర్పంచ్ మోడపోతుల సుభాషిణి, ఉపసర్పంచ్ సయ్యద్ ఇబ్బులు అన్నారు. గురువారం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందలూరు అంగన్వాడీ కేంద్రం వద్ద నీటి సదుపాయం ఏర్పాటు చేయాలని, వీధులలో డెంగీ జ్వరం ప్రబలకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని పంచాయతీ అధికారులకు సూచించారు. వాలంటీర్లు, వార్డు మెంబర్లు గ్రామంలోని సమస్యలను పంచాయతీ సెక్రెటరీ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో నందలూరు పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, సురేష్ కుమార్, సచివాలయం సిబ్బంది, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

కందుకూరు ఘటన విచారకరం

ప్రజాశక్తి-నందలూరు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కందుకూరులో టిడిపి సభ జరుగుతుండగా చోటు చేసుకున్న తొక్కిసలాటలో 8 మంది మృతి చెందటం విచారకరమని రాజంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎద్దుల విజయసాగర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పార్టీకైనా కార్యకర్తలే వెన్నుదన్ను, మూల స్తంభాలని అన్నారు. తొక్కిసలాటలో టిడిపి కార్యకర్తలు మృతి చెందడం చాలా బాధకరమైన విషయమని అన్నారు. ఆస్పత్రిలో చికిత్స పొదుతున్నవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. **రాయచోటి:** కందుకూరి ఘటనలో మృతి చెందిన వారికి ప్రసాదబాబు కార్యాలయంలో గురువారం టిడిపి నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరులో టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు పర్యటనలో అపశ్రుతి చోటు చేసుకోవడం దురదృష్టకరం అన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా మైనారిటీ నాయకులు ఇర్షాద్ ఖాన్, ఖలీల్, ఖాదర్ బాస్, సుగవాసి శ్రీని వాసులు,లాయర్ సతీష్ రెడ్డి, మన్నేరు రామాంజనేయులు,మాజీ కౌన్సిలర్ సహ దేవ, బడిశెట్టి రవి,రాజశేఖర్, ప్రసాద్ , అఫ్రోజ్, బాషా,ముత్తుకూరు రఫీ,వాకా వాసు,కిషోర్ చౌదరి, కరామత్, టిఎన్ఎస్ఎఫ్ శివ,ఆనంద్,రెడ్డి,రమణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా రంజకంగా జగన్ పాలన : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చిన్నమండెం

ప్రజా రంజకంగా సిఎం జగన్ పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన చిన్నమండెంలో జెడ్పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి, తొగట వీర క్షత్రియ సంఘ అధ్యక్షుడు మోడెం వీరాంజనేయ ప్రసాద్ లతో కలసి చిన్నమండెం మండల సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి, సుఖ సంతోషాలే ధ్యేయంగా జగన్ పాలన కొనసాగుతోందన్నారు. జనవరి 1 నుంచి 7 వరకు జరిగే పెన్షన్ వారోత్సవాలును జయప్రదం చేయాలని కోరారు. చంద్రబాబుకు ప్రజల సంక్షేమం, అభివృద్ధి ముఖ్యం కాదని, పబ్లిసిటీ ముఖ్యం వున్నట్లుగా తెలుస్తోందన్నారు. కందుకూరులో జరిగిన చంద్రబాబు సభలో జరిగిన తొక్కిసలాటలో 8 మంది ప్రాణాలును పోగొట్టుకోవడం విచారకరమని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నియోజక వర్గ పరిశీలకులు కరీముల్లా, మండల ఉపాధ్యక్షుడు ఏజాఎస్ అలీ ఖాన్, కో-ఆప్షన్ మెంబర్ గౌస్ సాబ్, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, శివారెడ్డి, రంగారెడ్డి, బాబు రెడ్డి, నిరంజన్ రెడ్డి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చుక్కా అంజనప్ప, మాజీ సర్పంచ్ అమ్మాజీ, ఎంపిటిసిలు రమేష్, శ్యామ్, వెంకటప్ప నాయుడు, శ్రీరాములు, రమణ, రెడ్డెప్ప, శ్రీదేవి, సర్పంచులు నజీర్ , అఫ్రోజ్, లోకేశ్వర్ రెడ్డి, జగనాథ్ రెడ్డి, దామోదర్, లక్ష్మి రెడ్డి, నజీర్ బాషా, వైసిపి నాయకులు నాగశేషా రెడ్డి,శివారెడ్డి,సీతాపతి రెడ్డి, గురవి రెడ్డి, సుబ్బా రెడ్డి, శంకర్ రెడ్డి, సాధిక్, జహీర్, బురాన్ ఖాన్, సలీమ్, షారుల్లా, కదిర్, సజాద్,చంద్ర, వెంకి, భాస్కర్ రెడ్డి, మురళి, జెసిపీ శేఖర్, ఖాజా పీర్, మహమ్మద్ షరీఫ్, ధనుంజయ పాల్గొన్నారు. **గాలివీడు :** ఎస్‌కె ఫంక్షన్ హాల్‌లో గ్రామ వార్డు సచివాలయ కన్వీనర్లు వాలంటీర్ల సమావేశానికి ముఖ్యఅతిధిగా విచ్చేసి ఆయన ఉపన్యాషించారు ఎంపీపీ జల్లా సుదర్శన్ రెడ్డి అధ్యక్షులు జరిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు కరీముల్లా, మండల వైస్ ఎంపిపి మిట్టపల్లె యదుభూషణ్ రెడ్డి, జెడ్‌పిటిసి కుమారుడు ఎస్‌కె.ఖాదర్ మోహిద్దీన్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు విశ్వనాధ రెడ్డి, సర్పంచ్‌లు లక్ష్మీదేవి,ఉమాపతి రెడ్డి, చెన్న కేసవ రెడ్డి,దీప్తి వెంకటాద్రి, బాబా ఫక్రుద్దీన్, ఉమా ప్రభాకర్, మల్లి కార్జున నాయుడు, మాజీ ఎంపిపి బండి చిన్నరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, గుమ్మా అమర నాధ రెడ్డి, ఎంపిటిసిలు అమానుల్లా, జనార్ధన రెడ్డి, గాలి శ్రీని వాసులు, చంద్రప్రకాష్ రెడ్డి, నాయకులు భానుమూర్తి రెడ్డి,హరినాధ రెడ్డి, చెంద్రా యుడు, కృష్ణయ్య, శివగంగాధర్, నాగశేఖర్ నాయుడు, గంగాధర్ నాయుడు, నాగభూషన్ నాయుడు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

పీలేరు : విద్యార్థులు, యువత మత్తు పానీయాలు, పదార్థాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రిన్సిపల్ శివరామ్ రెడ్డితెలిపారు. జిల్లా ఎస్ఇబి అడిషనల్ ఎస్‌పి రాజ్ కమల్ ఆదేశాల మేరకు పీలేరు ఎఇబి స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే అనారోగ్యం, అవి విక్రయించినా, దగ్గర ఉన్నా పోలీసులు విధించే శిక్షలు, వాటి వల్ల విద్యార్థులకు కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసులురెడ్డి, విద్యార్థులు, ఎస్ఇబి సిఐ వై. గురు ప్రసాద్ సిబ్బంది రాఘవయ్య, సుధాకర్, గంగా మహేశ్వరి పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MADANAPALLI.
O.S.NO : 451/2020

R.Parvathi. **...Plaintiff**
Vs
K.Bavaji and Others. **...Defendants**

NOTICE TO DEFENDANT NO-1&2

K.Bavaji, S/o Krishna Murthy. **...Defendant No.1**
K.Manjula, W/o K.Bavaji. **...Defendant No.2**
Both are residing at D.No.3-12, Pullareddy Street, Neeruguttavaripalli, Madanapalle.

పై దావాను వాది అయిన ఆర్.పార్వతి మీ నుండి దావా బాకీని రాబట్టుకొనుటకు గాను దాఖలు చేసియున్నారు. కోర్టు వారి ఆదేశానుసారం మీరు కోర్టు ముందు హాజరు కాలవలసినదిగా 03.01.2023వ తేదీకి వాయిదా వున్నది. కావున పై తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు నేరుగా గాని, మీ లాయర్ ద్వారా గాని హాజరు కావలయును. అలా రానంతట మీ పరోక్షములో సదరు దావాను పరిష్కరించబడును.

// By order of the court//
KAKULARAM KRISHNA REDDY, **B.Sc.,B.L.,**
Advocate & Notary
MADANAPALLE-517 325

NAME CHANGE

I,MUMTAZ KHANAM (old name) R/O Door No 12/27-A, Medara Street, Trunk Road. Rayachoty, Annamayya District, A.P.Changed my name as MAYANA MUMTAZ KHANAM W/O MAYANA SHABBEER AHMED KHAN (new name)

NAME CHANGE

I, MAYANA SHABBEER AHMAD KHAN S/O MAYANA RAHAMAN KHAN (OLD NAME) R/O.12/27-A,MEDARA STREET, TRUNK ROAD, RAYACHOTY, ANNAMAYYA DIST, A.P. CHANGE MY NAME AS MAYANA SHABBEER AHMED KHAN S/O MAYANA RAHAMAN KHAN (NEW NAME)

'ఉజ్వల భవిష్యత్తు'కు బాటలు వేసుకోవాలి

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని టంగుటూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన ట్యాబ్ లను ఎంపిపి మేడా విజయ భాస్కర్ రెడ్డి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్ ల ద్వారా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలిపారు. కార్యక్రమంలో టంగుటూరు సర్పంచ్ షేక్ మైనుద్దీన్, వైసిపి నాయకులు మంచా మురహరి, ఎస్.కె షావలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** పట్టణంలోని నెహ్రూ మున్సిపల్ హైస్కూల్లో గురువారం 8 వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ట్యాబ్ లను 23వ వార్డు కౌన్సిలర్ గిరిజా సాయిశేఖర్‌రెడ్డి అందజేసారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 8వ తరగతి విద్యార్థులకు ఎంతో ఉపయో గపడుతుందని విద్యార్థులు వీటిని ఉపయోగించు కొని ఉత్తమమైన విద్యను అభ్యసించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ హరికృష్ణ, ఉపాధ్యా యులు నాగసులోచన ,నిరూప, సాయి శేఖర్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు. **గాలివీడు :** గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ట్యాబుల పంపిణీ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు బి రెడ్డెన్న అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మిట్టపల్లి లక్ష్మీదేవి పాల్గొని విద్యార్థులకు ట్యాబ్ లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి జల్లా సుదర్శన్‌రెడ్డి, వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభూషణ రెడ్డి, మైనార్టీ నాయకుడు ఖాదర్ మోదిన్ , ఎంఇఒ చక్రియ నాయక్, సర్పంచ్ ఉమాపతి రెడ్డి వైసిపి పరిశీలకులు కరిముల్లా, గోప నపల్లి సర్పంచ్ చెన్నకేశవరెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **బి.కొత్తకోట:** 8వ తరగతి విద్యార్థులకు ట్యాబుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు నగర పంచాయతీ పరిధిలోని ఉర్దూ పాఠశాలలో నిర్వహించారు. వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పాగుండ ఖలీల్ అహ్మద్ చేతుల మీదుగా విద్యార్థులకు

విద్యార్థులకు ట్యాబ్ లు అందజేస్తున్న ఎంపిపి మేడా విజయ భాస్కర్ రెడ్డి

ట్యాబ్‌లను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాధ్యాయులు, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్ బాషా, నాయకులు సాబు, ఎస్.సద్దాం హుస్సేన్, సాయి, నక్క సంతోష్, రాము పాల్గొన్నారు. **పీలేరు:** ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్‌లను విద్యార్థులు జాగ్రత్తగా వినియోగించుకుంటూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి తెలిపారు. గురువారం కెవిపల్లి మండల పరిధి లోని అన్ని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల 8వ తరగతి విద్యార్థులకు టాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందించే ప్రతి సాయన్ని సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఈందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధి లోని మొత్తం 523 మంది విద్యార్థులకు, 79 మంది ఉపాధ్యాయులకు ఉచితంగా టాబ్‌లను పంపిణీ చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యశాఖాధికారి పి.రెడ్డి బాష, ఎంపిపి ఈశ్వరమ్మ, జడ్‌పిటిసి గజ్జల శృతి శీన్‌రెడ్డి, హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ కారపాకుల భాస్కర్ నాయుడు, సర్పంచులు, ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు సిఆర్‌పిలు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట : ' గడికోట'

క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

ప్రజాశక్తి-చిన్నమండెం

క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన చిన్నమండెంలో 66వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అంతర జిల్లాల అండర్-19 సాఫ్ట్ బాల్ టోర్నమెంట్, ఎంపికల్లో జెడ్పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి, తొగటవీర క్షత్రియ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజనేయ ప్రసాద్‌లతో కలసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులును పరిచయం చేసుకొని శాంతి కపోతాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ మారు మూలంగా ఉన్న చిన్నమండెంలో ఉమ్మడి జిల్లాల నుంచి క్రీడా కారులుతో రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు పండుగ వాతావరణంలో ప్రారంభం కావడం హర్షణీయ మన్నారు. గ్రామీణప్రాంత విద్యార్థులలో క్రీడా నైపుణ్యం ఎంతో దాగి ఉందని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలన్నారు. క్రీడా స్ఫూర్తితో గెలు పోటములును సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచించారు. జెడ్పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ ఆర్ హయాంలో పట్టణ ప్రాంత విద్యార్థులకు ధీటుగా గ్రామీణ ప్రాంత విద్యార్థులును విద్యాపరంగా అభివృద్ధి చేయడానికి ట్రిపుల్‌ఐటిలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రాష్ట్ర తొగటవీర క్షత్రియ సంఘ అధ్యక్షుడు వీరాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ చిన్నమండెంలో రాష్ట్రస్థాయి పోటీలు జరగడం అభినందనీయమన్నారు. కార్య క్రమంలో ఏపి స్కూల్ గేమ్స్‌సెక్రటరీ భానుమూర్తిరాజు, ప్రిన్సిపల్ రమేష్ , పిఇటి రామాంజులు, తహశీల్దార్ శ్రీరాములు నాయక్, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చుక్కా అంజనప్ప , మండల ఉపాధ్యక్షుడు ఎజాస్ అలీఖాన్, ఎంపిటిసిలు రమేష్, వెంకటప్ప నాయుడు, శ్యామ్ చంద్ర, సర్పంచులు లోకేశ్వర్ రెడ్డి, నజీర్ అహ్మద్, నజీర్ బాషా, జగన్నాధ రెడ్డి, లక్ష్మి రెడ్డి, దామోదర్, బాబురెడ్డి, నిరంజన్‌రెడ్డి, సలీమ్, అన్వర్‌బాషా, సాదిక్, జహీర్, సజద్, శేషారెడ్డి, మహ్మద్ షరీఫ్, ఖదీర్‌అహమ్మద్, వెంకి, చిన్న రెడ్డి, ఉపాధ్యాయులు, క్రీడా కారులు పాల్గొన్నారు.

నవరత్నాలతో నవశకానికి నాంది : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పుల్లంపేట

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నవరత్న పథకాలతో నవశకానికి నాంది పలికారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని వత్తలూరు గ్రామ సచివాలయ పరిధిలో వైసిపి నాయకులు కొల్లం గంగిరెడ్డి ఆధ్వర్యంలో గోపంపల్లి, హరిజనవాడ, మల్లెం వారిపల్లి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి మూడున్నరేళ్లలో జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి వర్గానికి ఆర్థిక లబ్ధి చేకూరుతుందని తెలిపారు. అర్హత ఉన్న వారి సంక్షేమ పథకాలు, పెన్షన్లు తొలగించట్లేదని, సామాజిక తనిఖీలు మాత్రమే చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పిటిసి రామనాథం,మండల కన్వీనర్ ముస్తాక్, డిఎస్‌పి శివ భాస్కర్ రెడ్డి, సిఐపుల్లయ్య, తాహశీల్దార్ నరసింహారావు, ఎంపిడిఒ ప్రకాష్, ఎస్ఐ సుబ్బారెడ్డి, ఎంపిటిసి వాణి, మాజీ ఎంపిటిసి సుబ్బారెడ్డి, విజయ్ కుమార్‌రెడ్డి, శంకర్ రెడ్డి, మల్లికార్జున, నాగేశ్వరరావు, నలినికుమార్ రెడ్డి, కేశవరెడ్డి, వెంకటయ్య, సుబ్రహ్మణ్యం, మడగల శీను, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** మండల పరిధిలోని కందుకూరు సచివాలయం పరిధిలో గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో

సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసు కుంటూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని, అర్హులైన పేదలందరికీ అందాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ గిరిధర్‌రెడ్డి, ఎంపిపి మహమ్మద్, జడ్పిటిసి శివన్న, ఎస్.ఎస్‌ఫయాజ్, సంకుసబ్జీ సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇదేంఖర్మ కార్యక్రమంలో టిడిపి నాయకులు

శవ రాజకీయాలు వైసిపికి అలవాటే : టిడిపి

ప్రజాశక్తి -నందలూరు

శవ రాజకీయాలు చేయడం వైసిపి నాయకులకు అలవాటేనని టిడిపి మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, మండల క్లస్టర్ ఇంచార్జి పసుపులేటి ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి గొబ్బిళ్ల సుబ్బరాయుడు అన్నారు. గురువారం టిడిపి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జి బత్యాల చెంగల్ రాయుడు సూచన మేరకు ఇదేంఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం గట్టుమీదపల్లెలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు సభలో తొక్కిసలాటలో టిడిపి కార్యకర్తలు మృతి చెందితే వైసిపి నాయకులు రాజకీయం చేయడం దుర్మార్గం అన్నారు. రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన సాగుతోందని, అధిక ధరలతో పేద మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గట్టుమీద పల్లి గ్రామ అధ్యక్షులు బాల నరసింహులు, బూత్ కన్వీనర్ నాగరాజు, బిసి సెల్ పార్లమెంట్ కార్యనిర్వాహ కార్యదర్శి చుక్క యానాది, ఎస్‌సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జ్యోతి శివ, తెలుగు యువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుండు సురేష్ ,మండల ఉపాధ్యక్షులు బి.నర్సయ్య, బూశెట్టి కిరణ్, ఎంపీ రావు, వెంకటేష్, శ్రీను, చంద్ర,బాబు వెంకటయ్య టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్మశానవాటికకు రూ.20 లక్షలతో ప్రహరీ

ప్రజాశక్తి-లక్కిరెడ్డి పల్లి

లక్కిరెడ్డిపల్లెలో ఈద్గా ప్రహరీ గోడ, ముస్లిం శ్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణాలుకు రూ.20 లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులుతో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.15 లక్షలు, ముస్లిం స్మశానవాటిక ప్రహరీగోడ నిర్మాణాలకు రూ.5 లక్షల ఎంపీ మిథున్‌రెడ్డి నిధులును, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మంజూరు చేయించారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపి టిసి దస్తగిరి, ఉపసర్పంచ్ రాజారెడ్డి, మసీదు కమిటీ ముతా వలీ, సయ్యద్ ఖళీళ్, ఛాన్‌బాషు, ప్రభుత్వ సర్కారాజీ ముక్తార్ అహ మ్మద్, సయ్యద్ ఏజదానీబాష, నాసిర్ అహమ్మద్, జాకీర్, ఖాజా, నబీ, బాబ్జి, అబ్దుల్ జబ్బార్,అన్వర్ సాగర్ పాల్గొన్నారు.

శ్రీవారి భక్తులకు అన్నదానం

మదనపల్లె అర్బన్ : పట్టణంలోని నీరుగట్టువారిపల్లికి చెందిన రాజశేఖర్‌స్వామి ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలకు పాదయాత్రగా బయలు దేరిన సుదర్శన సేన గోవిందమాల భక్తులకు టిడిపి నాయకుడు జయరామ నాయుడు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. గురువారం చింతపర్తి సమీపంలోని బహుదనది ఒడ్డున గుంటి గంగమ్మ ఆలయం దగ్గర అన్న ప్రసాదవితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏడాది పాదయాత్ర ద్వారా శ్రీవారిని దర్శించుకుంటున్న సుదర్శన సేన భక్తులకు జయరాం నాయుడు ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు జెవిరమణ, రామసముద్రం మండల మాజీ ఎంపిటిసి చలపతి నాయుడు, పెంచుపాడు స్వామి, వాసు, సుదర్శన సేన గురువు రాజశేఖర్ స్వామి పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం నేరం

ప్రజాశక్తి-నందలూరు

బహిరంగ ప్రదేశాలలో మద్యపానం నేరమని ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఎస్‌పి ఉత్తర్వుల మేరకు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రదేశాలను గుర్తించి నందలూరు, నాగిరెడ్డిపల్లి పంచాయతీ సెక్రెటరీలకు ఆ ప్రదేశాలను శుభ్రం చేయవలసిందిగా నోటీసు ఇచ్చామని తెలిపారు. శుభ్రం చేసిన తర్వాత సదరు ప్రదేశాలలో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించరాదని బ్యానర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎవరూ కూడా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించరాదని అలా కాదని సేవించిన ఎడల వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. **చిన్నమండెం :** ఆంగ్ల నూతన సంవత్సరం రాబోయే సంద ర్భంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ, అల్లరి చేసే వారిపై చర్యలు తీసు కొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ రమేష్‌బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎక్కడైనా మహిళలను, పిల్లలను ఆకతాయిలు తాగి ఆటపట్టించినట్లయితే ఆయా గ్రామ పరిధిలోని కార్యద ర్శులకు మహిళా పోలీసులకు, పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు.

మాతా శిశు సంరక్షణ కార్డు పరిశీలిస్తున్న డాక్టర్ వసీం అక్రమ్

మాతా శిశు సంరక్షణ కార్డులు అందరికీ ఇవ్వాలి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మాతా శిశు సంరక్షణ కార్డులు ప్రతి గర్భవతి వద్ద ఉండాలని డబ్ల్యూహెచ్ఒ కన్సల్టెంట్ డాక్టర్ వసీం అక్రమ్ పేర్కొన్నారు. గురువారం కోనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో సమావేశమై అన్ని గ్రామ సచివాలయాల్లో మాతశిశుసంరక్షణ కార్డులు నమోదు చేసి గర్భవతులు, బాలింతల రికార్డులు ఖచ్చితంగా ఉండాలని సూచించారు. మూడు నెలలగర్భవతి అయినప్పటి నుంచి కార్డు తప్పనిసరిగా అందించాలన్నారు. కార్డులు ప్రతినెల ఎఎన్ఎంలు పరిశీలన చేసి కాన్పు సమయంలో తోడ్పాటు నివ్వాలని తెలిపారు. తల్లి, బిడ్డ క్షేమాలు, బాలింతలకు అందాల్సిన టీకాలు సకాలంలో అందించి కార్డులో నమోదు చేయాలన్నారు. ఆరోగ్య సిబ్బంది ఆయా గ్రామసచివాలయం వద్దకు వెళ్లి గర్భవతుల ఇమ్యునైజేషన్, గర్భవతుల ఆరోగ్య పరిరక్షణ గురించి వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ఒ రవీంద్ర, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

108 అంబులెన్సులో మండలానికి చెందిన ఓ మహిళ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళితే మండలంలోని యాలగిరివారిపల్లికు చెందిన జి.మంజునాథ్ భార్య శిరీషకి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. దీంతో ఆమెను కాన్పు కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో బడికాయలపల్లి వద్దకు రాగానే పురిటి నొప్పులు అధికం కావడంతో ఇఎంటి శైలజ,పైలట్ రాజులు జాగ్రత్తలు తీసు కోవడంతో శిరీష పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఈ సందర్భంగా ఇఎంటి శైలజ మాట్లాడుతూ తల్లి,బిడ్డలు క్షేమంగా ఉన్నారని శిరీషకి ఇది రెండో కాన్పని పేర్కొన్నారు.

108 అంబులెన్సులో మగ బిడ్డకు జన్మనిచ్చిన శిరీష

సమావేశంలో మాట్లాడుతున్న ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి

వైసిపి విజయానికి సమన్వయంతో కృషి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

వైసిపి విజయానికి ప్రజాప్రతినిధులు, నాయకులు సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు, సమన్వయంతో కృషి చేయాలని నియోజకవర్గ పరిశీలకులు ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఎంపిడిఒ కార్యాలయ సమావేశపు హాల్లో కన్వీనర్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో గతంలో కంటే అత్యధిక మెజారిటీ సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. నవరత్నాల పథకాలను ఇంటింటా వివరించాలన్నారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందుకుంటే వారిని గుర్తించి వారికి న్యాయం చేయాలని సూచించారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి పులివెందుల తరహాలో అంతకంటే మిన్నగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన వాస్తవాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. సమావేశంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు చిన్ రెడ్డి, మండలా అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, రాష్ట్ర నాయకులు రెడ్డిశేఖర్ రెడ్డి, సింగల్‌విండో చైర్మన్ భార్గవరెడ్డి, స్థానిక సర్పంచ్ నీలుఫర్, మండల కో-ఆప్షన్స్ సభ్యులు జమాల్ భాష, కోటిరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు. **కురబలకోట :** కురబలకోటలో నూతన సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలతో నియోజక వర్గ పార్టీ పరిశీలకులు ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పిటిసి బి. బైసాని జ్యోతి, పెద్దమండ్యం రెడ్డి శేఖర్‌రెడ్డి, ఎంపిపి బి.దస్తగిరి, బైసాని చంద్రశేఖరెడ్డి, ఆదినారాయణ, డిఆర్.ఉమాపతిరెడ్డి, భూదేవి పాల్గొన్నారు. **పెద్దమండ్యం:** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ప్రతి ఇంటికి తీసుకెళ్ళాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వైసిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి టి. రెడ్డిశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. నియెజకవర్గం వైసిపి యాడ్వేజర్స్ సుబ్బారెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో వైసిపి మండలకన్వీనర్ చాంద్‌బాషా, కో-ఆప్షన్‌సభ్యులు ఖాదర్‌వలి, సర్పంచులు, బయ్య రెడ్డి, విశ్వనాధ్, విజయకుమారి సరస్వతి, జయమ్మ, బాషా, గంగులమ్మ, పిరాంబి, విశ్వనాధ్ రెడ్డి, ఎంపిఇసిలు, జయరామ్, రుక్మదారెడ్డి, కేశవ కోసూరి రామకృష్ణ, రెడ్డేప్ప రెడ్డి , నిరంజన్ రెడ్డి, ప్రకాష్‌రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డుప్రమాదంలో ఇంజినీరింగ్ విద్యార్థి మృతి

ప్రజాశక్తి-కురబలకోట

ట్రాక్టర్‌ను ఢీకొని ఇంజినీరింగ్ విద్యార్థి మృతి చెందిన సంఘటన కురబలకోట మండలంలో చోటు చేసుకుంది. ముదివేడు పోలీసులు తెలిపిన వివరాలు మేరకు ముదివేడు పంచాయతీ ఎర్ర మద్దివారిపల్లికి చెందిన హరినాథ్ రెడ్డి (20) అంగల్లులోని ఓప్రైవేటు కళాశాలలో బీటెక్ చదువు తున్నా డు. కళాశాలకు వెళ్లి తిరిగి ఇంటికి రాత్రి 8 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ముదివేడు సమీపంలోని ఒంటిల్లు వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వేగంగా ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ మృతి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి

మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

బి.కొత్తకోట : అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న ఓ వ్యక్తిని గురువారం అరెస్టు చేసినట్లు పెద్దతిప్పసముద్రం ఎస్ఐ మధురామచంద్రుడు పేర్కొన్నారు. ఎస్ఐ వివరాల మేరకు కర్ణాటక మద్యం అక్రమ రవాణాపై ముందస్తు సమాచారం వచ్చిందన్నారు. తమ సిబ్బంది సహాయంతో పాతకందూరు క్రాస్ వద్ద కర్ణాటక మద్యం తరలిస్తున్న సత్యసాయి జిల్లా, తనకల్లు మండలం, గమేనాయక్ తాండాకు చెందిన బి.రామచందేనాయక్ కుమారుడు బి.కృష్ణ నాయక్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామన్నారు. అతని వద్ద నుండి 110 ప్యాకెట్లు హయవర్డ్ చీర్స్‌విస్కీ 90 ఎం.ఎల్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎఎస్ఐ వెంకటస్వామి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్లు ఎస్ఐ తెలిపారు.